# 9న డిఆర్‌డబ్ల్యూలో జాబ్‌మేళా

గూడూరులోని డిఆర్‌డబ్ల్యూ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నెల 9వ తేదిన యువతులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వి. భారతలక్ష్మి గారు తెలిపారు. ఉదయం 9 గం లను నుంచి మధ్యాహ్నం 2. గంటల వరకు జరుగుతుందన్నారు. వయస్సు 18 – 26 వయస్సు కలిగి, 10వ, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ పూర్తి చేసిన యువతులు అర్హులని, అభ్యర్థినులు వారి వెంట ఆధార్ జెరాక్స్, బయోడేటా, బ్యాంక్ ఖాతా పుస్తకం జెరాక్స్ తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు jobskills.apssdc.in వెబ్ సైట్‌లో మీ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ ఖయ్యూం 7989613024, కళాశాల ఉపాధికల్పానాధికారి రాజేష్ 9490914755 లను సంప్రదించాలన్నారు.